بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 26.08.2022 (Telugu)**

# హజ్రత్ అబూబక్ర్ (రజి) హయాంలో అరబ్ బయట దౌర్జన్యమునకు పాల్పడుతున్న వ్యతిరేకులతో జరిగిన యుద్ధముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 26.08.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. శత్రువుల ఆగడాలను అరికట్టుటకు హజ్రత్ అబూబక్ర్ (రజి) సిరియా వైపు పంపిన నాలుగు సైన్యముల ప్రస్తావన జరుగుతుండెను. మూడు సైన్యముల ప్రస్తావన గత ఖుత్బాలో చేయబడెను. నాలుగవ సైన్యము హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) నాయకత్వములో పంపబడెను. దీని గురించి ఇట్లు వ్రాయబడినది. నాలుగవ సైన్యమును హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) నాయకత్వములో హజ్రత్ అబూబక్ర్ (రజి) సిరియా వైపు పంపిరి. హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) సిరియాకు పంపబడక ముందు ఖజాఅలోని ఒక ప్రాంతములో దానములు వసూలు చేయుటకు నియమించబడిరి. తీర్పు తర్వాత వారు (రజి) మదీనాకు పిలువబడిరి. ప్రజలు గుమి కూడుటకు మదీనా శివారులోకి వెళ్లి గుడారము వేసుకోవాలని వారు ఆదేశించబడిరి. వారు (రజి) బయలు దేరుటకు సిద్ధమైనప్పుడు వారిని సాగనంపుటకు హజ్రత్ అబూబక్ర్ (రజి) అక్కడికి చేరుకొని వారికి కొన్ని ఉపదేశములు చేసిరి. బదులుగా హజ్రత్ అమర్ బిన్ ఆస్ (రజి) ఇట్లనినిరి. మీరు నా గురించి ఆశిస్తున్నదానిని నిజం చేసినచో, నా గురించి మీ అభిప్రాయము తప్పు కాకున్నచో ఎంత బాగుండును.

వారి సైన్యములో 6,7 వేల వరకు సైనికులుండిరి. గమ్య స్థానము పాలస్తీనా నిర్ణయించబడెను. వారు వెయ్యి మంది సైనికులతో కూడిన సైన్యమును విడిగా సిద్ధము చేసి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) నాయకత్వములో రోమ్ వైపు పంపిరి. ఈ సైన్యము వెళ్లి రోములతో తల పడి శత్రువు శక్తిని తునా తునకలు చేసెను. తద్వారా వారు విజయము సాధించిరి. కొందరు ఖైదీలను తమ వెంట తీసుకొని తిరిగి వచ్చిరి. హజ్రత్ అమర్ (రజి) ఖైదీలను విచారించగా రోముల సైన్యము రువైస్ నాయకత్వములో ముస్లిములపై అకస్మాత్తుగా దాడి చేయుటకు సన్నాహాలు చేస్తున్నదని తెలిసినది. ఈ సమాచారము ఆధారంగా వారు (రజి) సైన్యమును క్రమబద్ధీకరించిరి. రోములు దాడి చేసినప్పుడు ముస్లిములు వారి దాడిని అరికట్టుటలో సఫలమైరి. వారు తిరిగి పోక తప్పలేదు. తర్వాత వారిపై తిరుగుదాడి చేసి శత్రువుల శక్తిని నాశనం చేసి మైదానమును వీడి పారిపోవుటకు తప్ప విధి లేకుండా చేసిరి. ఇస్లామీయ సైన్యము వారిని వెంబడించెను. రోముల వేలాది సైనికులు హతమైరి. ఇంతటితో ఈ యుద్ధము ముగిసినది.

రోమ్ చక్రవర్తి హర్ఖల్ ఆ రోజులలో పాలస్తీనాలో వుండెను. ముస్లిముల సన్నాహాల వార్తలు

అతనికి తెలియగా అతడు ప్రాంతీయ నాయకులను సమావేశపర్చి, వారి ముందు ఉద్రేకముతో ప్రసంగములు చేసి ముస్లిములకు వ్యతిరేకంగా యుద్ధము చేయాలని ప్రేరేపించెను. పాలస్తీనా ప్రజలను ముస్లిములకు విరుద్ధంగా సన్నద్ధం చేసిన తర్వాత అతడు దమిష్క్‌కు చేరెను. అక్కడి నుండి హిమస్, అన్తాకియా చేరుకొనెను. పాలస్తీనా వలె అతడు ఈ ప్రాంతములలో కూడ ఉద్రేకపూర్వక ప్రసంగములు చేసి అక్కడి ప్రజలను ముస్లిములకు విరుద్ధంగా యుద్ధమునకు సన్నద్ధం చేసెను. అతడు కూడ స్వయంగా అన్తాకియాను కేంద్రముగా చేసుకొని ముస్లిములకు పోటీగా సన్నాహాలు చేయసాగెను. హర్ఖల్ వద్ద చాలా పెద్ద సైన్యము వుండెను. అందుకే ముస్లిముల ప్రతి సైన్యమునకు పోటీలో విడి విడిగా సైన్యమును పంపుటకు అతడు సంకల్పించెను. తద్వారా ముస్లిముల ప్రతి సైన్యమును విడిగా బలహీనపర్చాలని భావించెను.

హ్రజత్ అబూఉబైద్హ్ బిన్ జర్రాహ్ జాబియా ప్రాంతము సమీపములో వున్నప్పుడు వారి వద్దకు ఒక వ్యక్తి వచ్చి హర్ఖల్ అన్తాకియాలో వున్నట్లు సమాచారము అందించెను. మిమ్ములను ఎదురించుటకు అతడు ఎంత పెద్ద సైన్యమును సిద్ధము చేశాడనగా అతని తాత ముత్తాతలు సైతం ఇంతకు ముందు గత జాతులకు విరుద్ధంగా ఇంత పెద్ద సైన్యము సిద్ధము చేయలేదు. ఇందుకు వారు (రజి) రోమ్ చక్రవర్తి హర్ఖల్ సంకల్పముల గురించి హ్రజత్ అబూబక్ర్ (రజి) కు సమాచారము అందించిరి. వారు (రజి) బదులుగా ఇట్లు వ్రాసి పంపిరి. అన్తాకియాలో అతను నివాసముండుట, అతని, అతని సహచరుల ఓటమి, మీ, ముస్లిముల విజయమునకు ఇదొక సూచిక.

హ్రజత్ అమర్ బిన్ (రజి) కూడ హ్రజత్ అబూబక్ర్ (రజి) కు ఉత్తరము వ్రాసిరి. వారు (రజి) సమాధానముగా ఇట్లు వ్రాసిరి. మీ ఉత్తరము నాకు అందినది. అందులో నువ్వు రోములు సైన్యమును సమావేశపరచినట్లు ప్రస్తావించావు. అల్లాహ్ తఆలా తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు, మనకు అధిక సైన్యము వలన విజయము, సహాయము అందించలేదని గుర్తుంచుకోండి. అప్పుడు మా పరిస్థితి ఎట్లుండెననగా మేము వారి సల్లం వెంట యుద్ధము చేసేవారము. మా వద్ద కేవలం రెండే రెండు గుర్రములు వుండెను. ఒంటెపై కూడ వంతులవారీగా సవారీ అయ్యేవారము. అయినను అల్లాహ్ తఆలా శత్రువులకు విరుద్ధంగా మాకు సహకరించి విజయము అందించెను.

హ్రజత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ (రజి) కూడ అక్కడి పరిస్థితులు వ్రాస్తూ హ్రజత్ అబూబక్ర్ (రజి)తో సహాయము కోరిరి. బదులుగా వారు (రజి) ఇట్లు వ్రాసిరి. వారితో మీరు తలపడినప్పుడు వారిపై విరుచుకుపడండి, యుద్ధము చేయండి. అల్లాహ్ తఆలా మిమ్ములను అవమానపర్చడు. అల్లాహ్ ఆజ్ఞతో చిన్న పక్షములు పెద్ద పక్షములపై విజయము సాధిస్తాయని అల్లాహ్ తఆలా మనకు బోధించెను. అయినను నేను మీ సహాయము కొరకు వీర సైనికులను పంపిస్తున్నాను. వీరు మీకు సరిపోతారు. ఇంకా సైనికులు కావాలనే అవసరం మీకు రాదు.

హ్రజత్ హాషిమ్ బిన్ అత్బను ఇస్లామీయ సైన్యముల సహాయము కొరకు హ్రజత్ అబూబక్ర్ (రజి) సిరియా వెళ్లాలని ఆదేశిస్తు ఇట్లనిరి. ముస్లిములు నాకు ఉత్తరం వ్రాసి శత్రువులైన అవిశ్వాసులకు విరుద్ధంగా సహాయము అడిగిరి. కావున మీరు మీ సహచరులను తీసుకొని వారి వద్దకు వెళ్లండి. నీ వెంట వెళ్లుటకు నేను ప్రజలను సిద్ధం చేస్తున్నాను. హ్రజత్ అబూఉబైదహ్ వద్దకు చేరుటకు మీరు ఇక్కడి నుండి బయలు దేరండి.

హ్రజత్ సయీద్ బిన్ ఆమిర్ బిన్ హజీమ్‌ను హ్రజత్ అబూబక్ర్ (రజి) యుద్ధము కొరకు సిరియా పంపదలచిరి. వారు (రజి) హ్రజత్ అబూబక్ర్ (రజి) వద్దకు వచ్చిరి. సిరియా యుద్ధము గురించి తమ ప్రణాళికలను తెలిపిరి. యుద్ధము చేయు కోరికను వెల్లడించిరి. యుద్ధము కొరకు సన్నద్ధం కావాలని హ్రజత్ అబూబక్ర్ (రజి) వారికి ఆదేశాలిస్తు ఇట్లు సూచించిరి. నేను సిరియా వైపు ఒక

సైన్యమును పంపిస్తున్నాను. దీనికి నిన్ను అధ్యక్షునిగా నియమిస్తున్నాను. ప్రజలలో ఈ విషయమును సాటింపు చేయాలని వారు (రజి) హజ్రత్ బిలాల్ (రజి)ను ఆదేశించిరి.

హజ్రత్ సయీద్ (రజి) బయలు దేరుటకు సిద్ధమైనప్పుడు హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు హజ్రత్ బిలాల్ (రజి) వచ్చి ఇట్లు వేడుకొనిరి. నేను నా దేవుని మార్గములో యుద్ధము చేయుటకు బయలు దేరుటకు నాకు అనుమతి ఇవ్వండి. కూర్చుని వుండేకంటే యుద్ధము చేయుటయే నాకు ఎక్కువ ఇష్టము. బదులుగా వారు (రజి) ఇట్లు చెప్పిరి. నువ్వు యుద్ధము చేయాలని కోరినచో నువ్వు ఇక్కడే వుండాలని నేను నిన్ను ఆపలేను. నువ్వు కేవలం అజాన్ ఇవ్వాలని నేను కోరుకుంటాను. ఓ బిలాల్! నువ్వు దూరమైనచో నాకు ఆందోళన కలుగుతుంది. కాని ప్రళయ దినము వరకు మరల భేటీ కాలేని ఎడబాటు అనివార్యము. ఓ బిలాల్! నువ్వు సత్కర్మలు చేస్తుండుము. ఇది ప్రపంచము నుండి నీ సద్ది. నువ్వు బ్రతికి వున్నంత వరకు నిన్ను గుర్తుండేటట్లు చేయును. మరణించిన తర్వాత మంచి పుణ్యము లభించును. హజ్రత్ బిలాల్ (రజి) ఇట్లు వేడుకొనిరి. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత మరెవరి కొరకు అజాన్ ఇవ్వదలచుకోలేదు. అనంతరం వారు (రజి) హజ్రత్ సయీద్ బిన్ ఆమిర్ బిన్ హజీమ్ (రజి)తో కలిసి బయలు దేరిరి.

తర్వాత యుద్ధము కొరకు వివిధ బృందములు మదీనాకు రావడం మొదలయ్యెను. ఇలా అదనంగా ప్రజలు హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు చేరుకొనిరి. వారిపై వారు (రజి) హజ్రత్ ముఆవియహ్ (రజి) ను సైనికాధికారిగా నియమించిరి. వారిని తమ సోదరుడు యజీద్ బిన్ అబూసుఫ్యాన్ వద్దకు చేరుకోవాలని ఆదేశించిరి. వారు (రజి) బయలు దేరి వారితో కలిసి పోయిరి. అనంతరం హజ్రత్ హంజ బిన్ అబూబక్ర్ హందానీ (రజి) ఒక వెయ్యి మంది సైనికులను లేదా అంతకంటే ఎక్కువ తీసుకొని హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు చేరుకొనిరి. వారి (రజి) సంఖ్యను, వారి సన్నాహాలను చూసి వారు (రజి) చాలా ఆనందించి, ఇట్లనిరి. మేము ముగ్గురు సైన్యాధ్యక్షులను నియమించాము. నువ్వు ఇష్టమున్న వారితో కలిసిపోవచ్చును. ముగ్గురు సైన్యాధ్యక్షులలో అందరికంటే ఉత్తములు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్సంగము పరంగా గొప్ప హజ్రత్ అబూఉబైదహ్ బిన్ అల్ జర్రాహ్ (రజి) అని ముస్లిములతో తెలుసుకొని వారితో కలిసి పోయిరి.

హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి) వరుస ఉత్తరముల వలన హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను సిరియాకు పంపుటకు నిర్ణయించబడెను. అప్పుడు వారు (రజి) ఇరాఖ్‌లో వుండిరి. సిరియా వెళ్ళాలని, అక్కడి ఇస్లామీయ సైన్యములకు నాయకత్వము వహించాలని ఆదేశిస్తు వారిని హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశించిరి. హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి)కు ఇట్లు సూచించిరి. సిరియాలో ముస్లిముల యుద్ధ నాయకత్వము ఖాలిద్ (రజి) కు అప్పగించబడెను. నువ్వు అతనిని ఎదురించకూడదు. మాట విని ఆదేశమును పాటించుము. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ముస్లిములతో బుస్రా చేరుకొనిరి. కావున సైన్యములన్ని అక్కడికే చేరుకున్నాయి. అందరు ఇక్కడి యుద్ధములో వారినే నాయకులుగా చేసుకొనిరి. వారు నగరమును చుట్టుముట్టిరి. ఇక్కడి నివాసులు ముస్లిములకు పన్ను చెల్లిస్తామని తద్వారా ముస్లిములు వారి ప్రాణాలను, ధనమును, సంతానమును రక్షిస్తారని ఒప్పందము చేసుకొనిరి.

ఇంకా అజ్నాదీన్ లేదా అజ్నాదైన్ కూడ గలదు. రెండు రకాలుగా వ్రాసి వుంది. దీని గురించి వివరములు ఇట్లు గలవు. బుస్రా విజయము తర్వాత హజ్రత్ ఖాలిద్ (రజి), హజ్రత్ అబూ ఉబైదహ్ (రజి), హజ్రత్ షురహ్‌బీల్ (రజి), హజ్రత్ యజీద్ (రజి)ను వెంట తీసుకొని హజ్రత్ అమర్ బిన్ ఆస్

(రజి) సహాయము కొరకు పాలస్తీనా వైపు బయలు దేరిరి. హ(జ్రత్ అమర్ (రజి) ఆ రోజులలో పాలస్తీనాలోని క్రింది ప్రాంతములలో వుంటూ ఇస్లామీయ సైన్యములతో కలవాలని కోరుతుండిరి. కాని రోముల సైన్యముల వారిని వెంబడిస్తుండెను. వారిని యుద్ధము చేయక తప్పని పరిస్థితిలోకి నెట్టుతుండిరి. ముస్లిములు వస్తున్నట్లు రోములు తెలుసుకొనగా వారు అజ్నాదీన్ వైపు జరిగిరి. హ(జ్రత్ అమర్ (రజి) ముస్లిముల సైన్యముల గురించి విన్నప్పుడు వారు అక్కడి నుండి బయలు దేరి ముస్లిములతో కలిసి పోయిరి. అందరు అజ్నాదీన్‌లో గుమికూడిరి. అనంతరం రోములకు ఎదురుగా నిలబడిరి. రోముల సైనికులు ముస్లిములకు ఎంతో కొంత ధనమిచ్చి తిరిగి పంపాలని ఆశించెను. ఈ విషయమును హ(జ్రత్ ఖాలిద్ అవమానకరంగా తిప్పి కొట్టిరి. హ(జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ముందుకు వచ్చి సైన్యమును క్రమ బద్ధీకరించిరి. ప్రజలకు యుద్ధము చేయాలని ఉత్సాహపరుస్తు వారి మధ్య నుండి వెళ్తుండేవారు. ఒక చోట నిలిచే వారు కాదు. ఇట్లనే వారు నేను దాడి చేసినప్పుడు మీరు కూడ దాడి చేయండి. అనంతరం ఇరు పక్షములలో భీకర యుద్ధము జరిగినది. రోములు పారిపోయి ప్రణాలను రక్షించుకొనిరి. ముస్లిముల నాయకుణ్ణి కుట్రతో హత్య చేయాలని ప్రయత్నించిరి. కాని విఫలమైరి. రోముల నాయకుడు వర్దాన్, హ(జ్రత్ జరార (రజి), వారి సహచరుల చేతిలో తన దుష్ట ఫలితమునకు చేరి ప్రాణాలు కోల్పోయెను. రోములకు ఈ విషయము తెలియగా వారు ధైర్యము కోల్పోయిరి. ఈ యుద్ధములో రోముల సైనికులు ఒక లక్ష వుండిరి. కాని ముస్లిముల సంఖ్య కేవలం 30 వేలు లేదా 35 వేలు మాత్రమే వుండెను. ఈ యుద్ధములో 3 వేల రోములు హతమైరి. ఓడిపోయిన వారి సైన్యము అనేక ఇతర నగరములలో ఆశ్రయము పొందలవసి వచ్చెను. అజ్నాదీన్ విజయము తర్వాత హ(జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ ఉత్తరము ద్వారా ఈ శుభవార్త హ(జ్రత్ అబూబక్ర్ (రజి) కు అందించిరి.

చివరలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహ్ అజ్నాదీన్ యుద్ధ కాలము గురించి గల సందేహాలను నివృత్తి చేసి దమిష్ఖ్ విజయము గురించి ఇన్‌షాఅల్లాహ్ వివరములు తర్వాత ప్రస్తావించబడునని తెలిపిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |